క్లుప్తంగా

మైక్‌సెట్ అందజేత



మైక్‌ను విరాళంగా ఇస్తున్న ఉద్యోగులు

నిర్మల్‌రూరల్: మండలంలోని వెంగ్వాపేట్ ఉన్నత పాఠశాలకు గ్రామానికే చెందిన ఉద్యోగుల సంఘం రూ.20వేల విలువైన మైక్‌సెట్‌ను గురువారం విరాళంగా అందించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యు.గజ్జారాంకు అందజేశారు. ఇందులో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాడిశెట్టి శంకర్, నాయకులు వీరమల్ల పోశెట్టి, రాజేశ్వర్, ముత్తన్న, భూమన్న, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత



సరుకులు అందిస్తున్న రాజన్న

భైంసాటౌన్: పట్టణంలోని రాహుల్‌నగర్‌లో బీజేపీ నాయకులు గాలి రాజన్న ఆధ్వర్యంలో పలువురు కాలనీవాసులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ముందుగా కాలనీవాసులతో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం పలువురికి 25కిలోల బియ్యం, 5 కిలోల పప్పు, నూనె, పంచదార వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

బాబా ఆలయంలో భక్తుల సందడి



పూజలు చేస్తున్న భక్తులు

కుంటాల: మండలంలోని కల్లూరు సాయి బాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం బాబాకు మంగళ స్నానం, అభిషేకం, అర్చన, హారతి కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

చెక్కుల పంపిణీ



చెక్కు అందిస్తున్న మహేశ్వర్ రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ నియోజకవర్గంలోని 63 మంది లబ్ధిదారులకు రూ.14.50 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం బీజేఎల్పీ నేత మహేశ్వరిరెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోన్: మండల కేంద్రానికి చెందిన తూము నరేశ్‌కు రూ.12,500 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. గురువారం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి తన నివాసంలో అతడికి చెక్కు అందించారు. బీజేపీ నాయకులు జక్క రాజేశ్వర్, మార గంగారెడ్డి ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నర్సాపూర్ (జి): మండల కేంద్రంలోని పోస్టాఫీస్ ఎదుట గురువారం పోస్టుమాస్టర్ మహేశ్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాయకులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నతంగా స్థిరపడాలి



బహుమతులు అందిస్తున్న మోహన్‌రావు

భైంసాటౌన్: పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు కష్టపడి చదివి ఉన్నత కొలువుల్లో స్థిరపడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, ప్రజాట్రస్ట్ చైర్మన్ బి.మోహన్‌రావు పటేల్ అన్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక దారాబ్జి ఫ్యాక్టరీలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్‌లో అభ్యర్థులకు ఇటీవల క్విజ్ పోటీలు నిర్వహించగా.. విజేతలకు బహుమతులు అందజేశారు.

పంద్రాగస్టు పండుగ

జిల్లావ్యాప్తంగా గురువారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాయాల్లో జాతీయజెండా ఎగురవేశారు. మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించి.. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నాయకులు, అధికారులు పాల్గొన్నారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయం, క్యాంపు కార్యాలయం, గాంధీ పార్కులో బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి.. తన క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, జిల్లా జనరల్ ఆసుపత్రిలో సూపరిటెండెంట్ సునీల్, టీఎన్జీవోస్ భవనంలో అధ్యక్షుడు ప్రభాకర్, ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ హైదర్, ఎంఐఎం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అజీమ్ బిన్ జెండా ఎగురవేశారు. నిర్మల్ కోర్టులో నిర్వహించిన వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవిష్య, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ గాంధీచౌక్ నుంచి పాతమార్కెట్, నగరేశ్వర్‌వాడ చౌరస్తా, శాంతినగర్ రోడ్, ఈద్గాం, కొత్త బస్టాండ్, తిరుమల టాకీస్ మీదుగా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఇంటి వరకు సాగింది. భైంసాలోని ఏరియాస్పత్రి, ఎంపీడీవో కార్యాలయంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ అవినాష్‌కుమార్, ఆర్డీవో కార్యాలయంలో కోమల్ రెడ్డి జెండా ఎగురవేశారు. ఖానాపూర్ కోర్టు వద్ద జడ్జి జితిన్‌కుమార్, మున్సి పల్ కార్యాలయంలో చైర్మన్ సత్యం, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సైదారావు, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సరిత జెండా ఎగురవేశారు

– సాక్షి నెట్‌వర్క్



నిర్మల్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీస్తున్న యువకులు



నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి



సోన్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎస్సై గోపి



పెంబిలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ లక్ష్మణ్



నిర్మల్‌లో జెండాకు వందనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నిర్మల్ టీఎన్జీవోస్ భవనంలో జెండా ఎగురవేస్తున్న అధ్యక్షుడు ప్రభాకర్



నిర్మల్‌లోని ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద..



జిల్లా కేంద్రంలోని కోర్టులో మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న జడ్జిలు



నిర్మల్‌రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీవో రత్నకల్యాణి



లక్ష్మణచాందలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ జానకి, సిబ్బంది



భైంసారూరల్: చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో మహనీయకుల వేషధారణలో విద్యార్థులు



భైంసా ఏరియాస్పత్రిలో జెండాకు వందనం చేస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



తానూరు మండలం ఎల్వి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు



ముధోల్‌లో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్, తదితరులు



కుంటాలలో జెండా వందనం చేస్తున్న డీపీవో శ్రీనివాస్, అధికారులు



లోకేశ్వరంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ మోతీరాం



నర్సాపూర్(జి)లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్



కడెంలో...



ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ సైదారావు



సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌లో..



దిలావర్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో..



దస్తురాబాద్‌లో..



కుభీర్‌లోని శిశుమందిర్ పాఠశాలలో..

నేడు ముధోల్ ఎమ్మెల్యే రాక

లోకేశ్వరం: మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం ఉదయం 11గంటలకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని బీజేపీ మండల కన్వీనర్ జయసాగర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ కార్యకర్తలు, గ్రామాల కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

సమాజ సేవకుడికి సన్మానం

భైంసాటౌన్: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముధోల్ నియోజకవర్గ డైరెక్టర్ సాప పండరిని పలువురు ఘనంగా సన్మానించారు. మంగళవారం సికింద్రాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్ నేషనల్ అచీవర్స్ అవార్డుతో సత్కరించారు. ముధోల్ నియోజకవర్గ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన నేపథ్యంలో పట్టణంలోని శ్రీ మేధ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో జేకే పటేల్, కరస్పాండెంట్ శ్రీకాంత్, డైరెక్టర్ ప్రేమానంద్, ప్రిన్సిపాల్ సాయినాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు కెనరాబ్యాంక్ చేయూత



స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది

ఖానాపూర్: పట్టణంలోని కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి స్కీమ్ ద్వారా పట్టణంలోని బాలికల జెడ్పీహెచ్‌ఎస్‌లో చదువుతున్న ఐదుగురు ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు గురువారం స్కాలర్‌షిప్ అందజేశారని హెచ్‌ఎం సంధ్యారాణి తెలిపారు. లత(ఆరోతరగతి), హరిక(ఏడోతరగతి), ఆర్.నందిని(ఎనిమిదో తరగతి) ఏడాదికి రూ.3 వేల చొప్పున, టి.పల్లవి(తొమ్మిదో తరగతి), ఆర్.రాజేశ్వరి(పదో తరగతి)కి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.19వేలు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు అధికారి సంధ్యుష, ఉపాధ్యాయులు ఉన్నారు.

క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

లక్ష్మణచాంద: రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ విడుదల చేసినందుకు గురువారం మండలంలోని పొట్టపెల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ విభాగం మండలాధ్యక్షుడు కె.రమేశ్, నాయకులు చందలి నర్సయ్య, శనిగారపు సాయన్న, ఎరువుల సాయన్న, జడ్డి సురేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

నేతకాని మహర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కైలాస్‌నగర్: నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం శేఖర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహార్ కులస్తులతో కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లాలో నేతకాని మహర్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జనాభా పరంగా ఉన్నప్పటికీ వెనకబాటుకు గురైన నేతకాని మహర్ కులస్తుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు సైతం విన్నవించినట్లు పేర్కొన్నారు.

మనసున్న మహారాజులు

- పాఠశాలలకు సాయం అందించిన పలువురు దాతలు

దస్తురాబాద్: స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు దస్తురాబాద్‌కు చెందిన వార్డు మాజీ సభ్యుడు, పూర్వ విద్యార్థి నాన్న రాజు గురువారం రూ.50 వేలను విరాళంగా అందించారు. పాఠశాలలో మైదానం సరిగా లేక విద్యార్థులు ఆడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు చెప్పడంతో రాజు ముందుకొచ్చి సాయం అందించారు. మరిన్ని విరాళాలతో మైదానాన్ని చదును చేయిస్తామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతరం విరాళం అందించిన యువకుడిని గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

పేద విద్యార్థులకు సాయం

లోకేశ్వరం: మండలంలోని గడ్చాంద ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ప్రవంతి, స్వాతి, రిశ్విక్, దీపిక, రితిక్ అనే విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ధర్మారావు ఆర్థికసాయం అందించారు. గురువారం ఒక్కొక్కరికి రూ.ఐదు వేల చొప్పున మొత్తం రూ.25 వేలను పుస్తకాలు, స్కూల్ ఫీజు కోసం విరాళంగా అందించినట్లు ధర్మారావు పేర్కొన్నారు.

ప్లేట్లు పంపిణీ

సోన్: మండలంలోని సిద్దులకుంట ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు మగ్గిడి నర్సారెడ్డి 50 ప్లేట్లను అందించినట్లు ప్రధానోధ్యాయుడు తాటికొండ రాజేశ్వర్ తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయులు పి.నర్సారెడ్డి, కార్యదర్శి రాజలింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



దస్తురాబాద్‌లో యువకుడిని సన్మానిస్తున్న నేతలు

కుర్చీలు అందజేత

తానూరు: స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం మ ండలంలోని హిప్పెల్లి ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన చంద్రే శివరాం అనే యువ నాయకుడు ఐదు కుర్చీలు, ఓ టేబుల్‌ను విరాళంగా అందించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్యాంరావ్ పటేల్, బాబాసాహెబ్, హెచ్‌ఎం సాయిలు, విద్యార్థుల పోషకులు పాల్గొన్నారు.

పారితోషికం అందజేత

కుంటాల: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2023–24లో పదోతరగతిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు సారంగాపూర్ మండలం జామ్ గ్రామానికి చెందిన అల్లాడి కవిత–వెంకటనర్సయ్య దంపతులు రూ.10 వేల నగదును బహుమతిగా అందించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఎంఈవో ముత్యం పేర్కొన్నారు. మండలంలోని అందాకూర్ ప్రాథమిక పాఠశాల ప్రహరీకి రూ.60వేల విలువైన సామగ్రిని ట్రాన్స్‌జెండర్ సిరి అందించారు. హెచ్‌ఎం మానాజి గారి సిద్ధిరాం తనవంతుగా విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాదుల సురేశ్, సాదుల ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.



తానూరు: దాతను సన్మానిస్తున్న గ్రామస్తులు



కుంటాలలో బహుమతి అందిస్తున్న దాతలు

సన్మానం

కుంటాల: మండలంలోని అందాకూర్ మాజీ ఎంపీటీసీగా పని చేసిన మధుకర్‌ను గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు సన్మానించారు. మాజీ సర్పంచ్ దాసరి కిషన్, పంచాయతీ కార్యదర్శి రమ్య, మహేశ్వర్ రావు, భోజన్న, వెంకటేశ్, సాయి ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. రోడ్డుకు మరమ్మతు ఎప్పుడో ...

తానూరు: మండలంలోని దాగాం నుంచి హంగిర్గా గ్రామానికి వెళ్లే మార్గంలో దాగాం శివారులో బీటీ రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు గుంత తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుకు మరమ్మతు చేయించి.. సమస్య పరిష్కరించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: గిరీశ్, పీఆర్ ఏఈ, ఫోన్: 98495 06521

